## మూడు గంటల కరెంటు ఎవుసానికి ఏం సరిపోతది..?

ఇనుగుర్తి: మాది వ్యవసాయ కుటుంబం. మాకు 17ఎకరాల భూమి ఉంది. నేను 36 ఏళ్లుగా ఎవుసం చేస్తున్న. కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటు సాలు అంటున్నరు. అసలు వాళ్లు ఎన్నడన్న ఎవుసం చేసిన మొఖమేనా? మూడుగంటల కరెంటుతో ఒక్క మడికూడా పారదు. సీఎం కేసీఆర్ ఎవుసానికి 24గంటల కరెంటు ఇచ్చి రైతుల పాలిట దేవుడైండు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ ఎనుకటి రోజులొస్తయి. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోసం అరిగోస పడ్డాం. మళ్లీ ఆ రోజులు మాకు వద్దు. ఇప్పుడు మోటరు చాలుచేసి వస్తే పొద్దాక అదే పారుతది పొలమంతా. ఏది ఏమైనా కేసీఆర్ పాలనలోనే రైతులం సంతోషంగా ఉన్నాం. మళ్లీ ఆయన వస్తేనే మా సంతోషం కొనసాగుతుంది.



–గుండ్ల వెంకన్న, రైతు, ఉప్పన్న చిన్ననాగారం

## ధరణితోనే భూములకు భద్రత



నర్సింహులపేట: సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణితో భూములకు భద్రత పెరిగింది. కాంగ్రెస్ నాయకులు ధరణిని రద్దు చేసి పట్వారీ వ్యవస్థ తీసుకొస్తామని అంటున్నారు. దీంతో భూములకు రక్షణ ఉంటుందా? పట్వారీ విధానం అమలైతే రైతులకు భూమి మీద ఉన్న ధీమా పోతుంది. కాంగ్రెస్ నాయకులు తీసుకొస్తానన్న కౌలుదారు కాలమ్ భయపెడుతున్నది. దీంతో బీడు భూములుగా మారుతయ్. సాగు విస్తీర్ణం తగ్గి పనులు దొరక్కా మళ్ల కరువు వస్తది. భూముల ధరలు కూడా తగ్గుతాయి. కేసీఆర్ ప్రభుత్వంలో అందరూ సంతోషంగా ఉన్నారు. ఇంతకంటే మంచి సంక్షేమ పథకాలు ఎవరూ తీసుకురారు. గతంలో ఎవరైనా తెచ్చిండ్రా.. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తది.

–జాటోత్ కిషన్ నాయక్, రైతు, హున్యతండా



# కాంగ్రెస్, బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదు

- గ్యారెంటీ లేని హామీలను నమ్మి మోసపోవద్దు
- డిసెంబర్ 3న మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పడుతుంది
- ప్రచారంలో రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్, నవంబర్ 28: కాంగ్రెస్, బీజేపీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని, వారిని నమ్ముకుంటే నట్టేట మునిగిపోతామని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మూడుకొట్ల సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం, నెహ్రూసెంటర్, గవర్నమెంట్ దవాఖాన, రైల్వే అండర్‌బ్రిడ్జి, స్టేషన్‌రోడ్, మదర్‌థెరిసా సెంటర్, వివేకానంద సెంటర్ వరకు ఎమ్మెల్యే శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్, నాయకులు, కార్యకర్తలో కసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమైక్య పాలనలో ఏ నాయకడు పట్టించుకోలేదని, నేడు సాధించుకున్న తెలంగాణలో అన్ని రకాల ప్రజల కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. నేడు సాగు, తాగునీటి కోసం ప్రాజెక్టులు నిర్మించుకున్నామని, కొద్ది సమయంలో రాష్ట్రాన్ని కోనసీమగా మార్చడంతో కాంగ్రెస్, బీజేపీ తట్టుకోలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. మహబూబాబాద్‌ను జిల్లా చేసుకున్నాక అభివృద్ధి వేగవంతమైందని, మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తే అభివృద్ధికి మానుకోట అడ్రస్‌గా మారుతుందన్నారు. మహబూబాబాద్ ప్రజలు అత్యంత చైతన్యవంతులని గ్యారెంటీ లేని హామీలను నమ్మి మోసపోవద్దని సూచించారు. కేసీఆర్‌కు మాత్రమే సపోర్టు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయంపై ఆధారపడే రైతులు బీఆర్ఎస్‌ను వదులుకోరని, పదేళ్లు నిర్విరామంగా పెన్షన్‌లు అందిస్తున్నారని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, బీడీ, గీత కార్మికులు మరిచిపోరని, తమ ఓటును బీఆర్ఎస్‌కే వేసి మళ్లీ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేస్తారని వివరించారు. డిసెంబరు 3న మూడోసారి ప్రజల సహకారంతో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, గోగుల రాజు, వైస్ చైర్మన్ ఫరీద్, మార్నేని వెంకన్న, చిట్యాల జనార్దన్, ఆదిల్, ఎం రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న పట్టణ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి



హోటల్‌లో పూరీలు వేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

కేసముద్రం, నవంబర్ 28: బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని ఏఎంసీ డైరెక్టర్ జాటోత్ హరీశ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటా వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి జీవస్తుంటారని, పంటల పెట్టుబడికి ఆర్థిక సాయం అందించాలనే ఆలోచన ఏ ముఖ్యమంత్రికి రాలేదన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు మరోసారి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుగులోత్ వీరునాయక్, ధరావత్ భీమా, అనిల్, దేవేందర్, బాలూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు ఓటు వేయాలి



ఈదులపూసపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 28 : గ్రామాలను అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సుధగాని మురళి కోరారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసం చేసే కాంగ్రెస్‌కు ఓటు వేయకుండా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, వెంకన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ సంక్షోభమే..



ఇనుగుర్తి: ప్రచారంలో మాట్లాడుతున్న అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

- కేసీఆర్ పాలనలోనే తండాలకు మహర్దశ
- అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేయాలి
- 'రైతు బంధు'ను ఆపింది కాంగ్రెస్సే..
- మానుకోటను అభివృద్ధి చేశా.. మళ్లీ ఆశీర్వదించండి..
- బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్/ ఇనుగుర్తి/ కేసముద్రం, నవంబర్ 28: స్వరాష్ట్రంలో తండాలు, గూడేలు, చిన్నగ్రామాలను పంచాయతీలుగా చేసి వాటి అభివృద్ధికి అనేక నిధులు మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్‌ను కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశానని, ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందేలా కృషి చేశానని, మళ్లీ ఓటుతో ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్, 24వ వార్డుల్లో, ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లి, రాముతండా, శీన్యతండా, కేసముద్రం మండలంలోని కట్టుగూడెం, కిష్టాపురం, ఉప్పరపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉప్పరపల్లిలోని సీతారామస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహబూబాబాద్‌ను మరింత అభివృద్ధి చేసుకునేందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోవడం ఖాయమన్నారు. గత పాలకులు తండాలు, గూడేలను పట్టించుకోలేదని సీఎం కేసీఆరే అడుగకున్నా వాటిని జీపీలుగా చేసి అభివృద్ధి చేశారని తెలిపారు. పోడు భూములకు హక్కుపత్రాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. కాంగ్రెస్ నాయకులు 3గంటల కరెంట్ చాలు అంటున్నారు. బావులకు 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకొమంట్టున్నారు.. వాళ్లు ఎన్నడన్న వ్యవసాయం చేసిన మొఖమేనా అని ప్రశ్నించారు. నేడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో 24గంటల కరెంటుతో రైతన్నలు సంతోషంగా రెండు పంటలు పండించుకుంటున్నారని, పొరపాటున కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కరెంటు కష్టాలు తప్పవని, అభివృద్ధి వందేళ్ల వెనక్కి వెళ్తుందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నీళ్లు, నిధులు, నియామకాలు, పేదల సంక్షేమం, వ్యవసాయం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేశారన్నారు. గోదావరిపై కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి చెరువులకు నీటిని విడుదల చేయడంతో రైతులు ఏడాదికి రెండు, మూడు పంటలు పండిస్తున్నారని తెలిపారు. 'మన ఊరు– మన బడి'తో ప్రభుత్వ విద్యను బలోపేతం చేశారని, నాణ్యమైన ఉచిత వైద్యం అందించేందుకు గ్రామాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు. పేదల అభివృద్ధి కోసం దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని పథకాలను అమలు చేస్తున్న కేసీఆర్‌కు ప్రజలు మరోసారి అండగా ఉండాలన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, బీఆర్ఎస్ గెలుపు కోసం సైనికుడిలా పని చేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే మ్యానిఫెస్టోలో పొందిపర్చిన రైతుబంధు ఎకరానికి రూ.16వేలకు పెంపు, రూ.400కే వంటగ్యాస్, అర్హులైన మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3వేలు, ప్రతీ కుటుంబానికి రూ.5లక్షల బీమా, కేసీఆర్ ఆరోగ్యరక్ష దార్వా రూ.15లక్షల బీమా గరిష్ట పరిమితి, తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబానికి సన్నబియ్యం, వృద్ధులకు పెన్షన్లు రూ.5,016కు పెంపు,ది వ్యాంగులకు రూ.6,016కు పెంపు, మహిళ గ్రూపులకు సొంత భవనాల నిర్మాణం, అగ్రవర్ణ పేదలకు గురుకులాల ఏర్పాటు చేస్తుందని వివరించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన తనను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో మానుకోట మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, బోనగిరి గోపి రత్నం గంగాధర్, గోగుల రాజు, మార్నేని వెంకన్న, కిరణ్, వద్ది నాగయ్య, పార్టీ రాష్ట్ర నాయకుడు వద్దిరాజు కిషన్, మాజీ ఎమ్మెల్సీ సావిత్రమ్మ, పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, రాష్ట్ర నాయకుడు నీలం దుర్గేశ్, ఆత్మ చైర్మన్ పోలెపల్లి నెహ్రూరెడ్డి, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు నజీర్ అహ్మద్, కముటం శ్రీనివాస్, మండల సోషల్‌మీడియా ఇన్‌చార్జి దార్ల భాస్కర్, యూత్ నాయకులు పాల్గొన్నారు.



కేసముద్రం: ఉప్పరపల్లిలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ప్రచార ర్యాలీలో పాల్గొన్న గ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు